

చొప్పదండిలో చిరుత సంచారంపై వదంతులు

చొప్పదండి, జూన్10: చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో చిరుత పులి సంచా రంపై పట్టణంలో వదంతులు వ్యాపించాయి. మార్కెట్ ఆవరణలో చిరుత సంచా రం దృశ్యాలు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగగా రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు చిరుత కాదని తేల్చి చెప్పారు. సీసీ కెమెరాలో కనిపిం చింది జంగపల్లి అని చెప్పారు. దీంతో చొప్పదండి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. చిరుత సంచరించినట్లు ఎలాంటి ఆనవాళ్లు లేవని అటవీశాఖ తెలిపింది.



హోంశాఖ సహాయ మంత్రిగా..

నాడు చెన్నమనేని... నేడు బండి సంజయ్



● కరీంనగర్‌కు దక్కిన అరుదైన అవకాశం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు హోంశాఖ సహాయమంత్రి పదవి వరించింది. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శాఖను కేటాయించారు. తనకు అత్యంత ప్రీతిపాత్రులైన నేతల్లో ఒకరైన అమిత్‌షా ప్రాతినిధ్యం వహిస్తున్న హోంశాఖలోనే సహాయమంత్రిగా బండి సంజయ్‌కుమార్‌కు అవకాశం లభించింది. గతంలో కరీంనగర్ నుంచే ఎంపీగా గెలుపొందిన బీజేపీ నేత చెన్నమనేని విద్యాసాగర్‌రావు హోంశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు బండి సంజయ్‌కుమార్ ద్వారా ఆ పదవి మళ్లీ కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి లభించింది. ఎంపీగా రెండోసారి గెలుపొందిన బండి రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టి పూర్తికాలానికి మించి ఆ పదవిలో సేవలందించడమే కాకుండా దాని ద్వారా జాతీయ ప్రధానకార్యదర్శి పదవి కూడా దక్కించుకున్నారు. రెండవసారి ఎంపీగా గెలుపొందిన తర్వాత ఆయనకు జాతీయ నాయకత్వం సముచిత స్థానం కల్పించింది. కేంద్ర సహాయమంత్రిగా ఆయనను ఎంపిక చేయడమే కాకుండా అత్యంత కీలకమైన హోంశాఖ సహాయ మంత్రిత్వశాఖను కట్టబెట్టారు. అందరూ ఊహించిన విధంగానే ఆయనకు కేంద్ర మంత్రి పదవి, కీలకశాఖ దక్కడం పట్ల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

● కరీంనగర్‌కు అనుబంధంగా కేంద్ర హోంశాఖ

కేంద్ర హోంశాఖతో కరీంనగర్‌కు ప్రత్యేక అనుబంధం ఉన్నట్లుగా కనిపిస్తున్నది. కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 1998, 1999లో ఎంపీగా గెలుపొందిన బీజేపీ నేత చెన్నమనేని విద్యాసాగర్‌రావుకు కూడా హోంశాఖ సహాయమంత్రి పదవి దక్కింది. ఆయన వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న మంత్రివర్గంలో హోంశాఖ మంత్రిగా ఎల్‌కె అద్వాని ఆధ్వర్యంలో ఈ పదవిలో కొనసాగారు. 1999 అక్టోబర్ 13 నుంచి 2003 జనవరి 29 వరకు విద్యాసాగర్‌రావు కేంద్రహోంశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం బండి సంజయ్‌కుమార్ అమిత్‌షా నేతృత్వంలో ఉన్న హోంశాఖలో సహాయమంత్రి పదవి దక్కించుకున్నారు. విద్యాసాగర్‌రావు రెండుసార్లు కరీంనగర్ ఎంపీగా గెలుపొందగా రెండవసారి ఆయనకు హోంశాఖ సహాయమంత్రి పదవి లభించింది. ఆయన దీనికి ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. బండి సంజయ్‌కుమార్ విషయంలోనూ కాకతాళీయమే అయినా ఇవే పరిస్థితులు మళ్లీ పునరావృతమయ్యాయి. బండి సంజయ్‌కుమార్ రెండవసారి కరీంనగర్ ఎంపీగా గెలుపొందిన తర్వాత కేంద్రమంత్రిగా అవకాశం లభించడం, అందులో హోంశాఖ సహాయమంత్రి దక్కించుకున్నారు. ఈయన కూడా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. గత మంత్రివర్గంలో హోంశాఖ సహాయమంత్రిగా పనిచేసిన కిషన్‌రెడ్డిది కూడా ఇదే పరిస్థితి. ఆయన కూడా రాష్ట్ర అధ్యక్ష పదవిని, హోంశాఖ సహాయమంత్రి పదవుల్లో కొనసాగారు.

అప్రమత్తంగా ఉండండి

- స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దండి
- వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క

కరీంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వర్షాకాలం నేపథ్యంలో చేపట్టా ల్సిన ముందస్తు అన్ని జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీ తదితర అంశాలపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశాలుంటాయని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా నియంత్రణ చర్యలను తీసుకో వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంచి నీటి ట్యాంకులను తరచూ శుభ్రపరచాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైనేజీల్లో నీరు నిల్వకుండా వెంట వెంటనే సిల్ట్ తొలగించాలని సూచించారు. నల్లాలు, బోరుబావుల వద్ద నీరు నిల్వకుండా చూసుకోవాలని, భారీ వర్షాలు కురిసినపుడు వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కోటి మంది స్వశక్తి మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రత్యేకంగా కృషిచేయాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్స్ త యారీ బాధ్య తలను మహిళకు అప్పగించామని, పాఠశాలల పునః ప్రారంభం వరకు వాటిని పూర్తిచేసి విద్యార్థులకు అందించాలని మంత్రి ఆదేశిం చారు. పురాతన ఇళ్లను గుర్తించి, ఎలాంటి నష్టం జరుగకుండా చూ డాలని వివరించారు. వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

● పకడ్బందీ ఏర్పాట్లు : అదనపు కలెక్టర్

వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లాలో పకడ్బం దీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి సీతక్కకు ఆయన వీడియో కాన్ఫరెన్సులో వివరించారు. శానిటేషన్ స్పెషల్‌డ్రైవ్ చేపట్టామని, దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయిస్తున్నామని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నామని వివరించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులతో కలిసి ముందు జాగ్రత్తలు తీసుకుంటు న్నామని అన్నారు. స్కూల్ యూనిఫామ్స్ 96శాతం పూర్తయ్యాయని, మంగళ వారం వరకు సిద్ధం చేసి ఉంచుతామని వివరించారు. స్వశక్తి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు తీరుపై సర్వే వేగవంతంగా చేపడుతున్నామని మంత్రికి వివరించారు. జిల్లాలో ఎక్కడ ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీవో రవీందర్, డీఆర్డీవో శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం హర్షణీయం

గణేశ్‌నగర్, జూన్ 10: కరీంనగర్ జిల్లా బీసీ బిడ్డ ఎంపీ బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి దక్కడం హర్షణీయమని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో బీసీ సంఘం నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో ఓబీసీలకు 27 మంత్రి పదవులు ఇవ్వడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆది మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సందబోయిన ప్రసాద్, జంగపల్లి శ్రీనివాస్ మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ చౌక్‌లో స్వీట్లు పంపిణీ చేస్తున్న బీసీ సంఘం నాయకులు

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు ఇప్పించాలి

సుభాష్‌నగర్, జూన్10: హుజూరాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు ఇప్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు. 2021లో హుజూ రాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక సదరం శిబిరాలను నిర్వహించారని తెలిపారు. అట్టి శిబిరాలకు సుమారు 2,200 మంది దివ్యాంగులు హాజరైనట్లు తెలిపారు. అయితే వారి వివరాలు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయకుండా డీఆర్‌డీఏ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇదే విషయమై పలుమార్లు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్‌కు విన్నవించగా ఆయన డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను ఇవ్వాలని డీఆర్‌డీఓ కార్యాలయానికి లేఖ రాసినట్లు తెలి పారన్నారు. లేఖ ఇచ్చి రెండు నెలలు అయినప్పటికీ డీఆర్‌డీఓ అధికారులు స్పందించడం లేదని, ఆపరేటర్లను పంపలేదన్నారు. ఇప్పటి కైనా డీఆర్‌డీఏ అధికారులు స్పందించి ఆపరేటర్లను ఏర్పాటు చేసి దివ్యాంగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సదరం సర్టిఫికెట్‌లను అందజేయాలని కోరారు.

IN THE COURT OF HON'BLE PRL. DIST. JUDGE AT KARIMNAGAR
Unregistered Appeal Suit of 2024
in
I.A.No.1399 of 2023
In
C.F.No.4591 of 2023
Between: -
Gali Thirupathi & (2) others
...Appellants/Defendants No.6 to 8
AND
Jupelli Sudhakar Rao
...Respondent/Plaintiff
Jupelli Satamma & (4) others
...Respondents/Defendants No.1 to 5
To
Jupelli Rajeswar Rao S/o Malla Rao, Aged about 78 years, Occu: Watchman, Hanuman Rice Mill, R/o Bornapalli Village, Huzurabad Mandal, Karimnagar District.
...(Respondent No.3)
WHEREAS the above named Appellants/Defendants No.6 to 8 has filed the above Appeal Suit against the order of Final Decree vide I.A.No.762/2018 in O.S.No.47/2015 Order dated 08-11-2022 by challenging the said order with delay of 314 days in filing of the appeal. As per the orders in I.A.No.273/2024 the notices served upon the Respondent No.3, whose appearance for adjudication of the above case. Now, the case is posted to 12-06-2024 at 10.30 AM for your APPEARANCE. Therefore, you are hereby directed to appear before the above said Court on the said date and time in person or through a pleader.
In default of your appearance the matter will be heard and determined in your absence.
//BY THE ORDER OF THE COURT//
Sd/- [A. GANGADHAR]
Advocate for Plaintiff
KARIMNAGAR, Cell No: 7386624866

బక్రీద్ వేడుకలకు ఏర్పాట్లు చేయండి

కరీంనగర్ టౌన్, జూన్ 10: బక్రీద్ వేడుకలకు నగరంలో ఈనెల 17న ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎంఐఎం నాయకులు కోరారు. సోమవారం ఈ మేరకు ఐఎం ఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీతో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు మేయర్ యాదగిరి సునీల్ రావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ బక్రీద్‌కు అవసరమయ్యే ఏర్పాట్లు చేయాలని కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ ఇతర అధి కారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంఐఎం ఫ్లోర్‌లీడర్ మహ్మద్ అఖిల్ ఫిరోజ్, కార్పొరేటర్లు షకీరా అంజూమ్, బర్కత్ అలీ, షర్ఫొద్దీన్, నుజహత్ ఫర్హీన్ అలీ, ఇప్రా తహేసీన్ అథీనా, జహీరాబాను తదితరులు పాల్గొన్నారు.

రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్



భగత్‌నగర్, జూన్ 10: రేకుర్తి డాక్టర్ భాస్కర్ మడేకర్ కంటి ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ కె లక్ష్మి కిరణ్ సోమ వారం సందర్శిం చారు. రేకుర్తి కంటి ఆసుపత్రి ఛైర్మన్ కొండ వేణుమూర్తికి హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శివయ్యతో పాటు పలు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లను అందించారు. ఉదార నేత్ర వైద్యశాలకు ఐఎస్‌ఓ 9001 సర్టిఫికెట్, ఐఎస్‌ఓ 14001 ఎన్విరాన్‌మెంటల్ సర్టిఫికెట్, ఐఎస్‌ఓ 5001 ఎనర్జీ సర్టి ఫికేషన్ సర్టిఫికెట్ల ను అందించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఆధు నిక పరికరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అరుదైన రెటినా గ్లకోమా, మెల్లకన్ను చికిత్సకు అందిస్తున్న సేవలను అభినం దించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచి తంగా కంటి పరీక్షలు, ఉచితంగా కంటి అద్దాలు అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఆసుపత్రి లోని శుభ్రత బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్ కొండ వేణుమర్తి, కోల అన్నారెడ్డి, శివకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాల కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి

కరీంనగర్ టౌన్, జూన్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథ కాల ద్వారా దర ఖాస్తు దారులు లబ్ధిపొందేందుకు నగరపాలక సంస్థ కార్యాల యంలో అదనంగా మరో పది కౌంటర్లను ఏర్పాటు చేయా లని కార్పొరేటర్లు మున్సిపల్ కమిషనర్ బోన గిరి శ్రీని వాస్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కార్పొరేటర్లు చాడ గొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, గంట కల్యాణి శ్రీనివాస్, సరిళ్ల ప్రసాద్, బండ సుమరమణారెడ్డి తదితరులు కమిషనర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆరు గ్యారెంటీల కోసం నగరంలోని 60 డివిజన్లలో అనేక మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకోగా చాలా మందికి ఆన్‌లైన్‌లో తప్పుదొర్లడం, సాంకేతిక కారణాలతో వారికి లబ్ధిపొందలేక పోయారని, అలాంటి వారి కోసం నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన ఒక కౌంటర్ సరిపోదని అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇన్నాళ్ల వారి ప్రయోజనం పొందలేక పోయారని, ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్విని యోగం చేసుకునేందుకు హెల్ప్‌డెస్క్‌లను పెంచి వారికి లబ్ధిచేకూరేలా చూడాలని కోరారు. ఇప్పటి వరకు అర్హత ఉండి ఆరు గ్యారెంటీలు పొందలేని వారు నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వచ్చి ఆధారాలతో సరిచూసుకొని ప్రయోజనం పొందాలని కార్పొరేటర్లు నగర ప్రజలకు సూచించారు.



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

నీట్‌పై న్యాయ విచారణ జరిపించాలి

గణేశ్‌నగర్, జూన్ 10: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడారు. పరీక్ష నిర్వహణలో ఎన్టీఏను తప్పించి నీట్ రీఎగ్జామ్ నిర్వహించాలని అన్నారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 60 మందికి 720 మార్కులతో టాప్ మార్కులు రావడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అందులో ఒకే సెంటర్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులు సాధించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎన్టీఏను నిర్వహణ నుంచి తప్పించి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రీ ఎగ్జామ్ నిర్వహించకుంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు తిప్పరపు రోహిత్ , నగర కార్యదర్శి వినయ్, సాగర్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వైభవంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు

కరీంనగర్ రూరల్, జూన్10: మండలంలోని దుర్శేడ్ గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం కాటమయ్య కొలువు సందర్భంగా తాటి చెట్టు మీద నుంచి కల్లుకుండను కిందకు దించే కార్యక్రమం ఆసక్తికరంగా జరిగింది. తాటిచెట్టు ఎక్కిన గీత కార్మికులు కల్లు కుండను ఒకరినుంచి మరొకరు తీసుకుని కిందకు దించి కాటమయ్యకు మొక్కులు చెల్లించారు. అనంతరం బైండ్ల పూజారుల ఆధ్వర్యంలో పుట్టకు నీళ్ల పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర భూమయ్య, ఉపాధ్యక్షుడు కొయ్యడ సంపత్, హరీష్ సభ్యులు పాల్గొన్నారు.





సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

కరీంనగర్ : 99854 79333
మానకొండూర్ : 63026 28816
హుజురాబాద్ : 98492 64461
జమ్మికుంట : 98499 55462
ACM : 99854 11274

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

19లోగా బీఎస్సీ ఆనర్స్ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, జూన్ 10: ఎస్‌యూ పరిధిలోని బీఎస్సీ ఆనర్స్ రెండు, నాలుగో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్ష రుసుం చెల్లించడానికి ఎలాంటి అపరాధ రుసుం లేకుండా 19వ తేదీ వరకు గడువు ఉందని పరీక్షల నియంత్రాణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీ రంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుం తో 21వ తేదీ వరకు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. పరీక్షలను జూలైలో నిర్వహించనున్నారు.

● ఎస్‌యూ పరిధిలోని ఎల్‌ఎల్‌బీ 2011-12 నుంచి 2019-20 వరకు అన్ని సెమిస్టర్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి ఈనెల 19వరకు ఫీజు చెల్లించాలని పరీక్షల నియంత్రాణాధికారి డాక్టర్ ఎన్ వి శ్రీ రంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో 21వ తేదీ వరకు తుది గడువు అని ఆయన తెలిపారు. పరీక్షలు జూలై లేదా ఆగస్టు నెలలో నిర్వహించనున్నారు.

'పొన్నంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం'

చిగురుమామిడి, జూన్ 10: బీసీ నేత, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి తిరుపతిగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నిరాధార ఆరోపనణలు చేయడం సరికాదన్నారు. తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. ఇప్పటికైనా బీసీల పట్ల చిన్న చూపు చూడటం కౌశిక్ రెడ్డికి తగదన్నారు. సమావేశంలో జిల్లా గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, ముంజ వెంకన్న, బుర్ర శ్రీనివాస్, ఇల్లందుల రాములు, పచ్చిమట్ల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

శంకరపట్నం, జూన్ 10: శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ శివారులో సోమవారం బైక్ పైనుంచి పడి ఓ వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన దేవునూరి అనిల్ కేశవపట్నం వైపు నుంచి రాజాపూర్ మీదుగా ధర్మారం వస్తున్నాడు. ఈ క్రమంలో రాజాపూర్ శివారులో బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ఘటనలో అనిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది అనిల్‌కు చికిత్స అందించి హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనం చోరీ.. కేసు నమోదు


ఎల్లారెడ్డిపేట, జూన్ 10: మండల కేంద్రంలోని గంప నాగేంద్రంకు చెందిన ద్విచక్ర వాహనం చోరీపై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ సోమవారం తెలిపారు. నాగేంద్రం తన బైక్‌ను ఈ నెల 5న స్థానిక బస్టాండ్ ప్రాంతంలో పార్క్ చేసి కిరాణా దుకాణానికి వెళ్లాడని, తిరిగి వచ్చి చూసేసరికి వాహనం కనిపించకుండా పోయిందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.















ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడి మృతి



అంజనేయులు మృతదేహం

సైదాపూర్, జూన్ 10: సైదాపూర్ మండలంలోని ఘణపూర్ తండాకు చెందిన బానోతు అంజనేయులు (18) ప్రమాదవ శాత్తు బావిలో పడి మృతి చెందాడు. పోలీ సులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘణపూర్ తండాకు చెందిన బానోతు మోతీలాల్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నాడు. కొడుకు అంజనేయులు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం రాత్రి 11 గంటలకు అంజనేయులు బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. అర్ధరాత్రి వరకు కూడా ఇంటికి రాకపోవడంతో తండ్రి మోతీలాల్ వెళ్లి ఎక్కడ వెతికినా కనబడలేదు. సోమవారం ఉదయం ఘణపూర్ గ్రామ శివారులోని రావుల చంద్రారెడ్డి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా అంజ నేయులు సెల్‌ఫోన్, చెప్పులు బావి గడ్డపై కనబడ్డాయి. బావిలోని నీళ్లను కరెంటు మోటర్‌తో తీయగా అంజనేయులు మృతి చెంది కనిపించాడు. తన కొడుకు అంజనేయులు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడని మృతుడి తండ్రి మోతీలాల్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.

నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాకు యత్నం



పట్టాదారు ఫిర్యాదుతో బయటపడిన వైనం

మున్సిపల్ రెవెన్యూ అధికారితో పాటు మరో ఇద్దరు రిమాండ్

పరారిలో కమిషన్‌తో పాటు కీలక వ్యక్తి

జగిత్యాల టౌన్, జూన్ 10: నకిలీ పత్రాలు సృష్టించి భూమి కబ్జాకు యత్నించిన ఐదు గురు వ్యక్తులపై జగిత్యాల పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఈ కేసు లో మున్సిపల్ రెవెన్యూ అధికారితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కమిషనర్‌తో పాటు కీలక వ్యక్తి పరారిలో ఉన్నట్లు పోలీసులు పేర్కొంటూ పూర్తి వివరాలు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలోని హస్నాబాద్ శివారులోని 1599 సర్వే నెంబరులో 12 గుంటల భూమిని పట్టణానికి చెందిన కీర్తి విజయ లక్ష్మి, వుటూరి గీతారాణి, గొల్లపెల్లి సత్యనారాయణలు కొనుగోలు చేసి పూర్తి హక్కుదారులుగా ఉన్నారు.

ఈ భూమిని ఎలాగైనా కబ్జా చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా కేంద్రంలోని సుతారిపేటకు చెందిన ఖాజా అమిరుద్దీన్ అతని స్నేహితులు ముజాకిర్ అలీ, ఇమ్రాన్ అనే ముగ్గురు కలిసి సాదాబైనామాకు సంబంధించి నకిలీ ధ్రువ పత్రాలు 13-బి, 13-సితో పాటు మ్యాపును సృష్టించారు. ముగ్గురు కలిసి జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న బదుగు ప్రసాద్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ అనీల్‌తో కలిసి నకిలీ ఇంటి నంబరు, నకిలీ ఆస్తి అసెస్‌మెంట్ పత్రాలను సృష్టించారు. వీటి ద్వారా ఇంటి నంబరుకు వెకెంట్ ల్యాండ్ ట్యాక్స్ ఐడెంటిఫికేషన్ నంబరు కోసం 2012 అక్టోబరు నుంచి 2025 మార్చి 31 వరకు ట్యాక్స్ కింద రూ. 97,500 చెల్లించి భూమిని కబ్జా చేసేందుకు పక్కాగా స్కెచ్ వేశారు. ఐదుగురు కలిసి కావాలని నేరపూరిత ఉద్దేశ్యంతో కుట్రపూరితంగా నకిలీ కాగితాలు సృష్టించి కబ్జాకు యత్నించిన భూమిని విక్రయించి వచ్చిన సొమ్మును ఐదుగురు కలిసి సమానంగా పంచుకునేలా కుట్రలు పన్నారు. తమ భూమిని కొందరు కబ్జాకు యత్నిస్తున్నారని తెలుసుకుని భూమికి పూర్తి హక్కు దారుగా ఉన్న కీర్తి విజయలక్ష్మితో పాటు మరో ఇద్దరు కలిసి కబ్జాదారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు.

ఈ భూమి తమదేనని అన్ని ధ్రువ పత్రాలు ఉన్నాయని, వీఎల్‌టీ నంబరు కూడా ఉందని కబ్జాదారులు హక్కుదారులను బెదిరించారు. దీంతో కీర్తి విజయలక్ష్మి జరిగిన విషయాన్ని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు 409, 420,461, 471, 468తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు సోమవారం మున్సిపల్ రెవెన్యూ అధికారి బదుగు ప్రసాద్‌తో పాటు ఖాజా అమిరుద్దీన్, ముజాకిర్ అలీలను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు, మున్సిపల్ కమిషనర్ అనీల్‌తో పాటు ఇమ్రాన్ పరారీలో ఉన్నట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ వివరించారు.

అత్యాచారయత్నం కేసులో మూడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, జూన్ 10: పదేళ్ల బాలికపై అత్యాచారానికి యత్నించిన సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కొండ రాహుల్(25)కు మూడేళ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సోమవారం తీర్పు ఇచ్చారు. సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి వివరాల ప్రకారం.. 2023లో సిరిసిల్లలోని వీధి లో పదేళ్ల బాలిక ఒంటరిగా వెళ్లగా రాహుల్ ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. యువకుడి బారి నుంచి తప్పించుకున్న బాలిక ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు విషయం చెప్పింది. ఈ సంఘటనపై బాధితురాలి తల్లి సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే ఆ యువకుడిపై అప్పటి సీఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పీపీ పెంట శ్రీనివాస్ వాదించారు. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీందర్ నాయుడు, కానిస్టేబుళ్లు మహేందర్, నరేందర్‌లు 13 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. నేరం రుజువు కావడంతో రాహుల్‌కు 3 సంవత్సరాల జైలు, రూ.2వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

కరీంనగర్ రూరల్, జూన్ 10: కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో సోమవారం కుక్కల దాడిలో మేడ శ్రీనివాస్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గంజాయి మత్తులో యువకుల హల్‌చల్

ఆటో డ్రైవర్‌ను ద్విచక్రవాహనంతో ఢీ, స్థానికులతో గొడవ



గాయపడిన రాజు

కోల్‌సిటీ, జూన్ 10: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోజురోజుకు గంజాయి మత్తులో యువకుల ఆగడా లు పెరిగిపోతున్నాయి. సోమవారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ముగ్గురు ఆటో డ్రైవర్లు నిలుచొని మాట్లాడుతుండగా గంజాయి మత్తులో అతివేగంగా వచ్చి బండి రాజు అనే ఆటో డ్రైవర్‌ను మోటార్ సైకిల్‌తో ఢీకొట్టడంతో రాజు ఎగిరిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గాయపడిన రాజును అటు ఇటూ తిప్పుతూ ఆ యువకులు ఇబ్బందులకు గురిచేశారు. విఠల్‌నగర్‌కు చెందిన సాయి, మహేష్ అనే ఇద్దరు యువకులు గంజాయి సేవించి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి అతి వేగంగా వచ్చి రాజును ఢీకొట్టారు. స్థానికులు వారిని పట్టుకోగా వారిపైనే యువకులు తిరగబడడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా మోటార్ సైకిల్‌ను వదిలి పారిపోయారు. గాయపడిన బండి రాజును గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తు న్నారు. అతని పరిస్థితి విషమంగా మారింది. ఘటన స్థలంలో పోలీసులు ఉన్నప్పటికీ ఆ యువకులను పట్టుకోవడం విఫలమయ్యారు.

భావితరాలకు ఉత్తమ విద్యార్థులను అందించాలి

శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్



మాట్లాడుతున్న ఎస్‌యూ రిజిస్ట్రార్ వరప్రసాద్

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 10: భావితరాలకు ఉత్తమమైన విద్యార్థులను అందించే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్ అన్నారు. శాతవాహన యూనివర్సిటీ మైదానంలో సోమవారం తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టు శారీరక పరీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులను పూర్తి చేసి అభ్యర్థులు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎదగాలన్నారు. క్రమశిక్షణ గల భారతాన్ని నిర్మించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు.

అనంతరం పీసెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ మైదానంలో అభ్యర్థులకు అన్ని సౌకర్యా లను కల్పించామన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం మొత్తం నుంచి 2,400 మంది పురుషులు, మహిళలు పీసెట్‌కు హాజరుకానున్నారని తెలిపారు. రోజుకు 600 మంది అభ్యర్థులను నాలుగు రోజులపాటు శారీరక పరీక్షలను నిర్వహించనున్నామన్నారు. మొదటిరోజు 478 మంది అభ్యర్థులు పాల్గొనగా వారికి శారీరక పరీక్షలను 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్‌తో పాటు వివిధ రకాల క్రీడాంశాలలో నైపుణ్యాలను పరీక్షించారు. రిజిస్ట్రార్ వరప్రసాద్ అతిథులతో కలిసి జెండా ఊపి 100మీటర్ల పరుగు పందెంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పీడీ జె ప్రభాకర్‌రావు, శాతవాహన యూనవర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ నజిమొద్దీన్ మునవర్, ఫిజికల్ డైరెక్టర్లు విజయ్‌కుమార్, శ్రీధర్‌రావు, నాగేశ్వర్‌రావు, పి శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



800 మీటర్ల పరుగులో పాల్గొంటున్న పీసెట్ అభ్యర్థులు

పాము కాటుతో మహిళ మృతి

పెద్దపల్లి రూరల్, జూన్ 10: మండలంలోని రాగినేడు గ్రామానికి చెందిన పడాల రజిత (38) అనే మహిళ పాముకాటుతో మృతిచెందింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం కుటుంబ సభ్యులతో నిద్రించగా ఆదివారం ఉదయం 2 గంటల ప్రాంతంలో గాఢనిద్రలో ఉన్న రజిత చేయికి పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త పడాల వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నంది రిజర్వాయర్‌లో తగ్గిన నీరు

ధర్మారం, జూన్ 10: ధర్మారం మండలం నందిమేడారంలో గల నంది రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గింది. ఈ రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో కింది భాగంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెలలో రైతులకు సాగు నీరు అందిం చేందుకు వేమునూర్ పంప్‌హౌస్ నుంచి ఎల్లంపల్లి పైపులైన్ ద్వారా నంది రిజర్వాయర్‌లో నీటి విడుదల చేశారు. దీంతో ఈ ప్రాంతంలోని వ్యవసాయ, గృహాల్లో ఉన్న బావుల్లో నీరు సమృద్ధిగా ఉండేది. అయితే ఇటీవల ఎండల తీవ్రత కారణంగా నంది రిజర్వాయర్‌లో నీరంతా అడుగంటి పోయింది. మొదటి రిజర్వాయర్‌లో కొంత నీరు ఉన్నప్పటికి చివరి వరకు నీరంతా అడుగంటి ఎడారిగా కనిపి స్తోంది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తే తప్ప ఇక్కడ నీటి ఇబ్బందులు తొలగిపోయే అవకాశాలు లేవు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేద్దామన్నా అందులో కూడా నీరు లేదని అధికారులు చెబుతున్నారు. ఇక ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తేనే నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారు.



నంది రిజర్వాయర్‌లో తగ్గిన నీటి మట్టం

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

ఎలిగేడు, జూన్ 10: ఎలిగేడు గ్రామానికి చెందిన కుడుదుల లచ్చయ్య(55)అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. జూలపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎలిగేడులో బర్లు కాసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడ్డాడు. ఆదివారం ఉదయాన్నే బర్లను తోలుకొని గ్రామ శివారులోని ఎర్రగుంట చెరువు పరిసరాల్లో కట్టేశాడు. తిరిగి సాయంత్రం సమయంలో బర్లను తోలుకొని రావడానికి చెరువు వైపు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెరువుకట్టపై నుంచి జారీ చెరువులో పడి మృతి చెందాడు. మృతుడు లచ్చయ్య భార్య కుడుదుల భాగ్యలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట కేసులో 13 ఏళ్లకు.. ఏయిర్‌పోర్టులో ఒకరి అరెస్టు

మల్యాల, జూన్ 10: పేకాట కేసులో పోలీసులు ఒకరిని 13 సంవత్సరాలకు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. 2011లో పేకాట ఆడుతూ ఏడుగురు పోలీసులకు పట్టుబడ్డారు. అయితే ఈ కేసులో మల్యాలకు చెందిన హుస్సేన్ అనే వ్యక్తి విదేశాలకు వెళ్లాడు. కోర్టుకు హాజరు కాకపోవడంతో పోలీసులు విదేశాలకు వెళ్లాడని కోర్టుకు తెలిపారు. దీంతో లుక్ అవుట్ సర్క్యూలర్ జారీ చేశారు. శనివారం విదేశాల నుంచి ఇంటికి తిరిగివస్తుండగా హైదరాబాద్ ఏయిర్‌పోర్టులో ఇమిగ్రేషన్ పోలీసులు పట్టుకొని మల్యాల పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సదరు వ్యక్తిని తీసుకువచ్చి సోమవారం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

రాయపట్నంలో ఇసుక డంపులు సీజ్

ధర్మపురి, జూన్ 10: ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో మైనింగ్ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం. రవిందర్‌రావు, పోలీస్ హెడ్‌కాన్ స్టేబుల్ ఎండీ సలీమొద్దీన్, ఆర్ఐ రాజేంద్ర ప్రసాద్ సోమవారం సంయుక్తంగా దాడులు చేసి ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. కొంత కాలం నుంచి కొందరు వ్యక్తులు గోదావరి నదిలో అక్రమంగా ఇసుకను తొలగించి దూర ప్రాంతాల్లో విక్రయించేందుకు పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉంచారు. అందిన పక్కా సమాచారం మేరకు దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన రూ 6 లక్షలు విలువ గల ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. దీంతో ధర్మపురి చుట్టు పక్క గ్రామాల్లో కూడ అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపుల యజమానులు భయాందోళనలు చెందుతున్నారు.



రాయపట్నంలో అధికారులు దాడులు చేసి సీజ్ చేసిన ఇసుక డంప్‌లు

ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం

- రూ.3లక్షలు తీసుకొని నకిలీ నియమాకపత్రం అందజేత
- ప్రజావాణిలో కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

సుభాష్‌నగర్, జూన్ 10: జిల్లా ఆసుపత్రిలో జీఎన్ఎమ్ నర్స్‌గా (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ) ఉద్యోగం ఇప్పిస్తామని రూ.3లక్షల రూపాయలు దండుకొని దొంగ నియామక పత్రాలు అందజేశారని బాధితురాలి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నుంచి బతుకుదెరువు కోసం 13సంవత్సరాల క్రితం మౌల్కర్ కవిత-దిలీప్ దంపతులు నగరానికి వచ్చారు. దిలీప్ స్థానికంగా పాన్ టేలా నిర్వహి స్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దిలీప్‌కు ఓ స్నేహితుని ద్వారా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన మాచర్ల రాజయ్య అనే వ్యక్తి పరిచయం అయ్యాడు.

ఈ క్రమంలో జిల్లా ఆసుపత్రిలో జీఎన్ఎమ్ నర్స్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మ బలికాడు. ఉద్యోగం కోసం 5లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పి ముందుగా 3లక్షలు తీసుకున్నాడు. చాలా రోజులుగా ఉద్యోగం గురించి బాధితులు అడుగుతుండడంతో కలెక్టరేట్ ఏవో, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నుంచి నకిలీ నియామక పత్రాలు ఇచ్చాడు. అనంతరం వారు ఉద్యోగంలో చేరేందుకు వెళ్లగా ఆ పత్రాలు నకిలీవి అని తేలింది. దీంతో వారు రాజయ్యను నిలదీశారు. అతడు తాను తీసుకున్న డబ్బుకు బాండు పేపర్ రాసిచ్చాడు. ఆ తర్వాత చాలా సార్లు రాజయ్యను డబ్బు ఇవ్వాలని ఒత్తిడి తీసుకువచ్చినా రేపు, మాపు అంటూ వాయిదాలు వేసుకుంటూ వచ్చాడు.

ఇటీవల ఆయనను డబ్బుల విషయంలో నిలదీయడంతో అసభ్య పదజాలంతో కులం పేరుతో దూషించడమే కాకుండా తమపై దాడికి ప్రయత్నించాడని బాధిత దంపతులు ఆరోపించారు. రాజయ్యపై చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



భర్తతో కలిసి ప్రజావాణికి వచ్చిన కవిత

నిరుపయోగంగా క్రీడాప్రాంగణాలు

రూ. లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం

చిగురుమామిడి, జూన్ 10: చిగురుమామిడి మండలంలో 17 గ్రామాలు ఉండగా 16 గ్రామాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన క్రీడాప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ఉపాధి హామీ పథకం ద్వారా 1.లక్షల 90 వేల రూపాయల చొప్పున ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేశారు. మండలంలోని పీచుపల్లిలో స్థలం సమస్యతో క్రీడా ప్రాంగణం నిర్మించలేదు. 16 గ్రామాల్లో దాదాపు 30 లక్షల 40 వేల రూపా యలు ఖర్చు చేసి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో బిల్లులు సక్రమంగా రాకపోవడంతో అసంపూర్తిగా పనులు చేసి వదిలేశారు. మరికొన్ని గ్రామాల్లో నామమాత్రంగా పనులు చేశారు. క్రీడా ప్రాంగణా లను ఉపయోగంలోకి తీసుకరావడానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అయా గ్రామాల్లో నిర్మాణం చేసిన క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేసి పాఠశాలల విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అయా గ్రామాల ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు ఉపయోగపడేలా చేస్తాం

మిట్టపల్లి మల్లేశం, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు

చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపట్టింది. పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేక అవి నిరుప యోగంగా ఉన్నాయి. ఇదే విషయంపై ఈ నెల 13న జరుగనున్న మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడి క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తాం.



ఉల్లంపల్లి క్రీడాప్రాంగణం

SUPER HIT నేడే చూడండి



HINDI 2D VERSION
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
ఎం.పి మాల్ - కాచిగూడ 2.15,8.10 | మంత్రామాల్ - అత్తాపూర్ 2.35,8.05
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.10pm | సుధా - ఖాజీబండ 1.45,3.15,7.10,10.50
TELUGU 2D VERSION
జిఎస్ఎమ్ - మలక్‌పేట 11.00,5.20 | సినిమాస్ - బాలానగర్ 10.40,4.30
అత్తాపూర్ మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 8.00pm | సినిమాస్ - చందానగర్ 11.40,8.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.55,4.50,7.55 | జీవీకే మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 2.05,4.55,10.40 | రాఘవేంద్ర - మల్కాజిగిరి 11.40,8.00
ఏషియన్ రాధిక - కాప్రా 10.20pm | మూవీటైమ్ - అమీర్‌పేట 11.30,5.00,10.15
ఎంటెర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.55,7.45 | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.50,10.20
SONY PICTURES RELEASE THRU NVR CINEMA - 9966963111

విజయవంతమైన 2వ వారం



దేవి 70-ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

నీట్ అవకతవకలపై విచారణ చేపట్టాలి



ఆందోళన చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

భగత్‌నగర్, జూన్ 10: నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ వద్ద ఫ్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ రమేష్, రవిందర్, జోసెఫ్, అవినాష్, మురళి, ఫిరోజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కరీంనగర్ కల్చరల్, జూన్ 10: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువును కొనసాగిస్తూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ప్రముఖ ఉపన్యాసకుడు, అంతర్జాతీయ ప్రేరణ శిక్షకుడు మునవర్ జమా పిలుపునిచ్చారు. సోమవారం హుస్సేన్‌పురలోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, ఇస్తాహిల్ బనాత్ అరబిక్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సందేశమిస్తూ కుటుంబం సమూలంగా అభివృద్ధి చెందాలంటే స్త్రీ పాత్ర ముఖ్యమని అన్నారు. తల్లిగా, భార్యగా, సోదరిగా, కూతురిగా బహుముఖ పాత్రల్లో ఉన్న స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అలీం కోర్సు చదువుతూ ఇంగ్లీష్‌లో రాణించాలని అన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. దేనికీ మనోవేదనకు గురి కావద్దని, కుంగి పోవద్దని అన్నారు. తీరం చేరేవరకు గెలిచి నిలవాలని అదే మానవ జన్మకు సార్థకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపల్ ముఫ్తి ఘియాస్ మెహియొద్దీన్, లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ముస్తాక్ అలీ, మౌల్వీ మహమ్మద్ రఫి, హాఫీజ్ హమీద్, ముఫ్తి మునెబ్, ముఫ్తి షయూబ్ అలీ, హాఫీజ్ కబీరొద్దీన్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ఆయుర్వేద క్యాంపు

కరీంనగర్ కల్చరల్, జూన్ 10: నగరంలోని జెడ్‌పి క్వార్టర్స్ ఆవరణలో చిన్న జీయరు స్వామి ఆశీస్సులతో జైశ్రీమన్నారాయణ భావ ఆయుర్వేద చికిత్స కేంద్రం, భగత్‌నగర్ గోష్ఠి ఆధ్వర్యంలో 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఏర్పాటు చేసిన స్వర్ణ అమృత ప్రాశన ఆయుర్వేద క్యాంపును సోమవారం మేయర్ యాదగిరి సునీల్‌రావు పూజలు జరిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ అమృత ప్రాశన మాత్రలు వేసుకున్న చిన్నారులు ఆయురారోగ్యాలతో మంచి మేధాశక్తిని కలిగి ఉంటారని అన్నారు. 2024 జనవరి మాసం నుంచి డిసెంబరు వరకు ప్రతీ నెలకొకసారి ఈ మాత్రలను వివిధ ప్రాంతాల్లో అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో భగత్‌నగర్ గోష్ఠి సభ్యులు, జైశ్రీమన్నారాయణ భావ ఆయుర్వేద చికిత్స కేంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ రూరల్, జూన్10: మండలంలోని బొమ్మకల్ గ్రామంలో సర్వే నెంబర్ 593లో 21 గుంటల స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామానికి చెందిన దొమ్మటి బాబు, అసిరి తిరుపతి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలానికి పక్కనే ఉన్న భూస్వాములు, పట్టదారులు, భూకబ్జాదారులతో కలిసి రెవెన్యూ అధికారి అండదండలతో ప్రభుత్వ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ స్థలంలో (రాయినూతిలో ఉన్న) దాదాపు 3వందల ట్రాక్టర్‌లతో మట్టి, మొరం పోసి బావి గడ్డను చదును చేసి పట్టా భూములలో కలుపుకున్నారని తెలిపారు. ఆస్థలంలో 2020 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసి పాతిన బోర్డును తొలగించారని పేర్కొన్నారు. ఈస్థలాన్ని సర్వే చేసి అర్హులైన పేదలకు ఇళ్ళ పట్టాలకు, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించి ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరారు.

మిషన్ భగీరథ సర్వేపై శిక్షణ

శంకరపట్నం, జూన్ 10: మండలంలోని కేశవపట్నం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మిషన్ భగీరథ సర్వేపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణాధికారి, ఎంపీవో సీహెచ్ జగన్మోహన్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, సర్వేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎంపీవో బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● రామడుగు : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరీష్, ఎంపీడీవో రాజేశ్వరీ, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, శిక్షకులు వేణు హాజరయ్యారు.

● గన్నేరువరం: మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్‌ల సర్వే యాప్ గురించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తిమ్మాపూర్ ఎంపీవో కిరణ్ కుమార్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు, వీవోఏలకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తీగల శంకర్, మిషన్ భగీరథ డీఈ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

●వీణవంక : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ పథకంపై సమగ్ర సర్వే చేపట్టేందుకు అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ, ఉపాధి హామీ ఉద్యోగులకు టీఏ ట్రైనర్ రమేష్ అధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

బాలికల వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు

జమ్మికుంట, జూన్ 10: జమ్మికుంట పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో 2024-25 విద్యా సంవత్సరానికి 57సీట్లు ఉన్నాయని, విద్యార్థినిలు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారి డి. లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ 48, బీసీ 06, ఎస్టీ 03, మొత్తం 57సీట్లు ఖాళీ ఉన్నాయని, అర్హులైన విద్యార్థినిలు తగిన ధ్రువపత్రములతో వసతి గృహంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

బాలభవన్‌లో రెగ్యులర్ శిక్షణ

కరీంనగర్ కల్చరల్, జూన్ 10: రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉన్న బాలభవన్‌లో సోమవారం నుంచి రెగ్యులర్ షెడ్యూల్ ప్రారంభమైంది. ఇటీవల వేసవి శిక్షణ శిబిరం ముగియడంతో రోజువారీ శిక్షణకు సిబ్బంది సిద్ధమ య్యారు. ప్రస్తుతం ప్రతీ రోజూ సిబ్బంది పనివేళలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 7 గంటల వరకు కాగా రోజూ జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన 5 నుంచి 16 ఏళ్ల చిన్నారులు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు సంగీతం, నృత్యం (జానపద, సెమీ క్లాసికల్, వెస్టన్), డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, టైలరింగ్, బ్యుటీషియన్, మృదంగం అంశాల్లో ఉచితంగా శిక్షణ పొందవచ్చు. ప్రతి శుక్రవారం సెలవుదినం కాగా ఆదివారం మాత్రం ఉదయం 10-30 గంటల నుంచి ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని బాలభవన్ సూపరింటెండెంట్ కట్ట మంజులాదేవి కోరారు.

'ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలి'

జమ్మికుంట రూరల్, జూన్ 10: ఎన్టీపీసీ నుంచి వస్తున్న బూడిద లారీలు అధిక లోడుతో వస్తున్నాయని, మంత్రి పొన్నం ప్రభాకర్ కమీషన్లు తీసుకుంటున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం సరికాదని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. సోమవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి చేస్తున్న చిల్లర మల్లర ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో మహమ్మద్ సజ్జద్, రాచపల్లి రమేష్, దొగ్గల భాస్కర్ పాల్గన్నారు.

● వీణవంక : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి లేదని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మదాసీ సునీల్ అన్నారు. సోమవారం వీణవంకలో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన స్థాయిని మరిచి పోయి బూడిద లారీలు ఆపడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని స్వంత గ్రామంలో అనేక సమస్యలున్నాయని ముందుగా వాటిని పరిష్కరించాలని గుర్తు చేశారు. బీసీ నాయకుని ఎదుగుదల ఓర్వలేక ఇష్టారీతిగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మంత్రి పొన్నంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదాసి సునీల్,మద్దుల ప్రశాంత్,ఒరేం అఖిల్,దాసారపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థికసాయం అందజేత

వీణవంక,జూన్10:మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పర్లపల్లి ప్రజ్వల ఎంబీబీఎస్ చదువుతోంది. ఆమెకు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో యూప్ టీవీ అధినేత పాడి ఉదయ నందన్‌రెడ్డి 25,000 ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు. ప్రతి సంవత్సరం తన వంతు సహాయంగా రైతు బంధు డబ్బులు విద్యార్థుల కోసం అందిస్తున్నట్లు తెలిపారు. వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, దాసారపు లోకేష్,వంశీకృష్ణ,చిట్టి,కుమారస్వామి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'



మాట్లాడుతున్న లారీ ఓనర్లు

సుభాష్‌నగర్, జూన్ 10: ఎన్టీపీసీ నుంచి లారీల్లో బూడిద తరలింపును హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆపాదించడాన్ని ఖండిస్తున్నామని లారీ ఓనర్స్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ నుంచి బూడిదను తరలిస్తున్న లారీలను ఆపడం, అవి అక్రమంగా వెళుతు న్నాయని, వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆపాదించడం సరికాదన్నారు. ఎన్టీపీసీలో వృథాగా ఉన్న బూడిదను ఇతర ప్రాంతాల్లో వివిధ అవసరాల నిమిత్తం లారీల ద్వారా తరలిస్తున్నామని తెలిపారు. ఇంతవరకు ఏ ఎమ్మెల్యే కూడా ఇలా లారీలను ఆపలేదన్నారు. దీనిపై ఆయనకు అవగాహన లేకనే అలా మాట్లాడుతున్నారని అన్నారు. ఇది గత ప్రభుత్వ హయాంలో కూడా కొనసాగిందని తెలిపారు. లారీలను ఆపడం వల్ల డ్రైవర్లు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. అనవసరంగా మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో చిరంజీవి, ఎండి తాహెర్, శ్రీనివాస్, బాలు, అనీల్, రమేశ్, సతీష్, శ్రీనివాస్, సయ్యద్ సిరాజుద్దీన్, జి శ్రీనివాస్, జి నర్సింహ, దేవునూరి బాలు, సయ్యద్ తౌసిస్, ఎండి తాలిబ్ పాల్గొన్నారు.

డ్రైనేజీలను శుభ్రపరచాలి

సుభాష్‌నగర్, జూన్10: రేకుర్తిలో గల విజయపురి కాలనీలోని డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి నీరు నిలువ ఉండకుండా చూడాలని బీజేపీ నాయకుడు దుర్గం మారుతి కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 19వ డివిజన్ పరిధిలో గల విజయపురి కాలనీ పాత గ్రామ పంచాయతీ వెనకాల, ఎస్సీ నేతకాని వీధిలో డ్రైనేజీ కాలువలు మురికి నీటితో నిండి దుర్గంధం వెదజల్లుతోందని తెలిపారు. ఈ విషయమై కార్పొరేటర్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ వారు స్పందించలేదన్నారు. అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజి కాలువలు శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లె కొమురమ్మ, అస్తపురం ప్రమీల, బండారి అంజలి, జాడి బారతమ్మ, జె పద్మ, గొల్లె లక్ష్మీ, గోదారి కనుకవ్వ, గొల్లె కనుకవ్వ, డి సరిత, డి లత, బి శృతి, గోదారి చంద్రయ్య, జాడి శివయ్య, పిట్టల సత్యనారాయణ, గొల్లెపల్లి తిరుపతి, బాసం కుమార్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

సుభాష్‌నగర్, జూన్ 10: మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను అందచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న వేళ నిరుపేద విద్యార్థులకు వారి అవసరం నిమిత్తం బ్యాగులు అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చకిలం శ్రీనివాస్, ప్రేమలత, రామోజి హరీష్ పాల్గొన్నారు.

హనుమాన్ సేవా సమితి సభ్యులకు సన్మానం

కరీంనగర్ కల్చరల్, జూన్ 10: గుడివాడలోని బంటుమిల్లి మండలం, పెద్దతుమ్మిడి గ్రామంలో ఐజి స్థాయి పోలీసు అధికారి వి సత్యనారాయణ నిర్మించిన 30 అడుగుల ఆంజనేయస్వామి దేవాలయ మూడో వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్‌కు చెందిన హనుమాన్ సేవా సమితి సభ్యులను సన్మానించారు. సోమవారం సమితి అధ్యక్షుడు బోగ శ్రీనివాస్ గురుస్వామి నేతృత్వంలో 41 మార్లు హనుమాన్ చాలీసాపారానం చేశారు. కార్యక్రమంలో విఠల్, భూంరావు, అశోక్, సూర్య, సురేందర్, లింగమూర్తి, సందీప్‌రావు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన కార్పొరేటర్లు

భగత్‌నగర్, జూన్ 10: కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్ బీజేపీ కార్పొరేటర్లు డిల్లీలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసినవారిలో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్, చొప్పరి వేణు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదినం

గణేశ్‌నగర్, జూన్ 10: బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జన్మదినాన్ని సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్యగౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆనంద్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి'

కరీంనగర్ అర్బన్, జూన్ 10: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లు రాజకీయాల కతీతంగా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రులు తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడతారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయం లోనే రాజకీయాలని, అనంతరం అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకూ అతీతంగా ఒకరికొకరు పరస్పరమైన సహకారంతో ముందుకువెళ్లడమే ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. కరీంనగర్‌లో డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించాలని, కరీంనగర్‌కు ట్రిబుల్ ఐటీ తీసుకురావాలని, సిరిసిల్లకు చేనేత సాంకేతిక కేంద్రం తీసుకురావాలని, కోరారు. కరీంనగర్ నుంచి వరంగల్ వరకు హైవే పనులు వేగవంతం చేయాలని, హన్మకొండ నుంచి సిద్దిపేట హైవే వేగవంతంపూర్తి చేయాలన్నారు. తీగలగుట్టపల్లి, ఉప్పల్ బ్రిడ్జిలను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

వాగేశ్వరి కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే



మాట్లాడుతున్న వాగేశ్వరి జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి

తిమ్మాపూర్, జూన్10: స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌ఈ విభాగాలలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, లాస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాగేశ్వరి విద్యాసంస్థల జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు వారి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ డి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మహాశక్తి ఆలయ వార్షికోత్సవం



ముస్తాబైన మహాశక్తి ఆలయం

కరీంనగర్ కల్చరల్, జూన్ 10: జిల్లా కేంద్రం లోని చైతన్యపురి మహాశక్తి ఆలయం మంగళవారం చతుర్దశ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ఆలయ వార్షికోత్సవ ప్రత్యక్ష పర్యవేక్షణ, నిర్వహణకు గాను ఆలయాన్ని ప్రతిష్ఠించిన జగద్గురు శంకరాచార్య హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి సోమవారం రాత్రి కరీంనగర్‌కు చేరుకున్నారు. విద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 4-30 గంటల నుంచి అమ్మవార్లకు అభిషేకం, స్వస్తి పుణ్యాహవాచనం, గణపతి పూజ, లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమం, స్వామీజీ అనుగ్రహభాషణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చనలు, హనుమాన్ చాలీసా, లలితా సహస్రనామ పారాయణాలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



కరీంనగర్‌లో కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్‌లో సతీమణితో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి

కరీంనగర్ అర్బన్, జూన్ 10: డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల సోమవారం ఘనంగా నిర్వహిచాయి. కరీంనగర్‌లోని ఇందిరా చౌక్‌లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ ఉన్నారు.

● తిమ్మాపూర్: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్ఎండీ కాలనీలో గల క్యాంపు కార్యాలయానికి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. ముందుగా అలుగునూర్ చౌరస్తాలో అంబేత్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అలుగునూర్‌లో మండలంలోని నుస్తులాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు భారీ గజమాలతో కవ్వంపల్లిని సన్మానించి, 58కిలోల కేక్ కట్ చేశారు. అనంతరం ఎల్ఎండీలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి కవ్వంపల్లి అనురాధ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

● గన్నేరువరం : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. గుండ్లపల్లిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. గునుకుల కొండాపూర్‌లో కొమ్మెర రవీందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రవీందర్‌రెడ్డి భూమి పూజ చేసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు.

● హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సొల్లు బాబు, పుష్పలత, లావణ్య, సుశీల, లక్ష్మి, రాధ, మహేశ్వరి, శంకర్, రవీందర్, రమేష్, శ్రీనివాస్, గూడూరి స్వామిరెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

● శంకరపట్నం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉప్పుగల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మానకొండూర్ : మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీంద్రాచారి, సంపత్‌గౌడ్, కె. శంకర్, జి. సంపత్, ఆర్. తిరుమల్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

● వీణవంక: కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గంగాడి రాజిరెడ్డి, పంజాల సతీష్, గూటం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ తదితరులు హాజరయ్యారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి



గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం నూతన భవనాలకు భూమిపూజ

మానకొండూర్, జూన్ 10 : సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి సహకార సంఘంలో నూతన గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోయిన సంఘానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అనభేరి రాధాకిషన్‌రావు, ఎంపిడివో ఎం. నర్సయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ పింగిలి రమేశ్, సీఈవో సత్యనారాయణరావు, సంఘం ఉపాధ్యక్షులు కర్క అనంతరెడ్డి, డైరెక్టర్లు పెంచాల రాజయ్య, మ్యాదరి మల్లేశం, చిరుతల యాదగిరి, గుంటి మల్లేశం, కర్క చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నాడి నర్సింహారెడ్డి, అన్నాడి జలపతిరెడ్డి, అవుదరి విజయ, కనకం సుజాత, పాశం సమ్మయ్య, సీఈవో గొండ రామయ్య రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కరీంనగర్ రూరల్, జూన్10: నగర శివారులోని విద్యారణ్యపురి రోడ్‌నంబర్1,2,3లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు రూరల్ విద్యుత్ శాఖ ఏడీఈ కొలుపుల రాజు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ



హనికర్

కరీంనగర్ టౌన్, జూన్ 10: ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ట్రినిటి విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆలిండియా 19వ ర్యాంకును జె హనికర్, 124వ ర్యాంకు రఘుపతి, 195వర్యాంకు అజయ్, 1005 ర్యాంకు బిరంజిత్‌కుమార్, 1213వ ర్యాంకునిస్సీ జాస్పర్, 1261వ ర్యాంకు అశిశ్, 1645వ ర్యాంకు జతిన్, 2281వ ర్యాంకు పి ప్రజ్వల్‌లు సాధించారు. ఆలిండియా స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ట్రినిటి విద్యా ర్థులను కళాశాల చైరమన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ర్యాంకులు సాధించడానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

శంకరపట్నం, జూన్ 10: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు కేంద్రంలో మంత్రి పదవి ప్రకటించడంతో సోమవారం శంకరపట్నం మండలంలో బీజేపీ శ్రేణుల సంబరాల అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు.

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు కేంద్రం మంత్రి వర్గంలో అవకాశం కల్పించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొంరయ్య, నాయకులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, దొంగల రాములు, కొయ్యడ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

●భగత్‌నగర్: కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ కేంద్ర మంత్రి కావడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నట్లు బీజేపీ నాయకుడు నరహరి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీజేపీలో కష్టపడి పని చేసే వారికి ఎంతటి గొప్ప పదవి అయినా వస్తుందనడానికి బండి సంజయే నిదర్శనమన్నారు.

న్యాయం చేయాలని ధర్నా

భగత్‌నగర్, జూన్ 10: నగరంలోని అంబోతుల వీర్య ఉత్పత్తి కేంద్రంలో సోమవారం ఉద్యోగులు ధర్నా నిర్వహిం చారు. శనివారం చింతకుంట గ్రామానికి చెందిన రాచకొండ బిక్షపతి అనే ఉద్యోగిని అంబోతు దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బాధితున్ని ఆదుకోవాలని కోరుతూ సహోద్యోగులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రమేష్, గట్టయ్య, రాజనర్సయ్య, లక్ష్మిరాజం, సరోజన, కొమురమ్మ, మునీర, ఐలయ్య, రాలింగు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదే మృతి

కరీంనగర్ రూరల్, జూన్10: కరీంనగర్ మండలం దుబ్బపల్లిలో సోమవారం సాయంత్రం మోతె శ్రీనివాస్‌రెడ్డికి చెందిన పాడి గేదె విద్యుదాఘాతంతో మృతిచెందింది. బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ రెడ్డి పొలంలో గేదెలకు మేత మేపుతుండగా సమీపంలోని 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ హెర్తింగ్ వైర్‌కు గేదే తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి వచ్చి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును రైతు శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ఆధారమైన సుమారు 70వేల రూపాయల విలువైన పాడి గేదే మృతి చెందిందని విద్యుత్ శాఖ నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన నాయకులు

వీణవంక,జూన్10:మండల బీజేపీ నాయకులు నూతనంగా కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను న్యూడిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రామిడి అదిరెడ్డి, జిల్లా నాయకులు చెన్నమాధవుని నర్సింహరాజు, ఆకుల రాజేందర్, సోంపల్లి సంపత్‌రావు, తదితరులు న్నారు.

●ఇల్లందకుంట : కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను ఇల్లందకుంట మాజీ సర్పంచ్ కంకణాల సురేందర్‌రెడ్డి సోమవారం డిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో బండి సంజయ్‌ను సన్మానించారు. ఆయన వెంట సామల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన డీఈవో

రామడుగు, జూన్ 10: మండలంలోని లక్ష్మీపూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు సోమవారం సందర్శించారు. ఈ పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలను రేపటిలోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మండల విద్యాధికారి వేణు, సీఆర్‌పీలు ఉన్నారు.

వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం

గన్నేరువరం, జూన్ 10: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తీగల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. తహశీల్దారుతో పాటు అధికారులు మాత్రమే హాజరు కాగా ఎంపీపీ, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో తీర్మానం చేశారు.

జీపీ కాంప్లెక్స్ వేలం పాటను అడ్డుకుంటాం

●సీపీఐ నాయకుల హెచ్చరిక

గన్నేరువరం, జూన్ 10: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ నెల 12న షాపింగ్ కాంప్లెక్స్, వారసంతలకు నిర్వహించే వేలంపాటను అడ్డుకుంటామని మండల సీపీఐ నాయకులు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంప్లెక్స్, వారసంతలలో నీటి సౌకర్యం, మూత్రశాలలు వంటి వసతులను ఏర్పాటు చేయకుండా వాటిపై వేలంపాట వేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వేలంపాటతో వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ కనీస వసతులు కల్పించడంలో అధికారులకు లేదని అన్నారు. ఇప్పటికైనా అన్ని వసతులు కల్పించే వరకు వేలంపాటను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చొక్కల్ల శ్రీశైలం, బోయిని మల్లయ్య, శ్రీనివాస్, భాస్కర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.